క్లుప్తంగా

ఏఎంసీ చైర్మన్ల ఫోరం రాష్ట్ర డైరెక్టర్‌గా ఝాన్సీరాణి

కమలాపూర్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం రాష్ట్ర డైరెక్టర్‌గా కమలాపూర్ ఏఎంసీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీరాణి ఎన్నిక య్యారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన తెలంగాణలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల సదస్సులో వ్యవసాయ మార్కెట్లలోని సమస్యల పరిష్కారం కోసం ఏఎంసీ చైర్మన్లతో రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల ఫోరాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా ఆ ఫోరం డైరెక్టర్‌గా ఝాన్సీరాణి ఎన్నికయ్యారు.

ఒకరిపై ఫిర్యాదు

ఆత్మకూరు : తన భూమిని ఇద్దరు వ్యక్తులు ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని ఓ మహిళ గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. చౌళ్లపెల్లి శివారులో గల తన భూమిని అదే గ్రామానికి చెందిన బండెల ఎల్లమ్మ, బండెల రాజు హద్దులు తొలగించి ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని, అలాగే తన నివాస స్థలంలో పెంటకుప్పలు పోసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని దండ్రె నాగరాణి ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

● మరొకరికి తీవ్రగాయాలు

ఆత్మకూరు : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందగా మరో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గుడెప్పాడ్ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గాజుల అరుణ(47) మండల కేంద్రానికి చెందిన మారేపల్లి ప్రమీల గుడెప్పాడ్‌లోని ఎస్‌ఎస్‌ఆర్ డెయిరీలో కూలీ పనికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుంది. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా హనుమకొండ నుంచి పరకాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో అరుణ అక్కడికక్కడే మృతిచెందగా మారేపల్లి ప్రమీలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆత్మకూరు ఎస్సై సతీశ్ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. గాయపడిన మహిళను ఆస్పత్రికి తరలించారు. కాగా మృతురాలికి ఒక కుమార్తె ఉంది.



అరుణ (ఫైల్)

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

వేలేరు : లారీ నడుపుతుండగా డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ సంఘటన మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం .. నల్లగొండ జిల్లా దామరచర్ల ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్(55) డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం నల్లగొండ నుంచి మండలంలోని పీచర గ్రామానికి సిమెంట్ బస్తాలలోడ్ తీసుకుని వచ్చాడు. పీచరలో బస్తాలు దించి తిరిగి నల్లగొండకు వెళ్తున్న క్రమంలో మల్లికుదుర్లకు రాగానే ఆకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చి స్టీరింగ్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. కేసు నమోదు చేసి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు.



నడికూడ : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆర్డీఓ నారాయణ



కమలాపూర్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్కూల్ యాజమాన్యం



పరకాల : బిట్స్ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి

● ఆర్డీఓ నారాయణ
● వలు పాఠశాలల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
● ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నడికూడ : ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి అని పరకాల ఆర్డీఓ నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మరియామాణిక్యం, విజయ్‌కుమార్, రమ, కృపమ్మ, రమేశ్, కవిత ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆర్డీఓ నారాయణ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైన, ఆదర్శమైన వృత్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పీఎస్ హెచ్‌ఎం రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఎంఈఓలు చదువుల సత్యనారాయణ, సునీతారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను ఎంపీడీఓ వీరేశం, ఎంఈఓలు శాలువాతో సత్కరించి షీల్డ్స్ (అవార్డులు) అందించారు. ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవాని, ఉపాధ్యాయులు రామకృష్ణ, తిరుపతి, వెంకటేశ్వర్లు, రాజు, వెంకటయ్య, తిరుపతిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, చంద్రప్రకాశ్, శ్రీనివాస్, రవికుమార్, సుమన్, ఎంఆర్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గల సీయస్ఐబీజేఎం ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చేరియన్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజునాయక్, రాజన్న, బిజయ్, సామెల్, ప్రవళిక, శైలజ, ఉమ, శృతి, జెస్విన్, లిబి, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరకాల : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా బిట్స్ ప్రిన్సిపాల్ యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో విద్యార్థులు ఆటాపాటలతో సందడి చేశారు. బిట్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి అభినందించారు.

కమలాపూర్ : మండల కేంద్రంలోని విశ్వభారతి హైస్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ఇంజపురి మధుబాబు, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, ప్రవీణ్, శశికళ, లావణ్య, అరుణ, రమేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శాయంపేటలో..



ఎల్కతుర్తిలో..



ఆత్మకూరులో..

ఈ-పాస్ ద్వారానే యూరియా అందించాలి

● ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి

పరకాల : మండల పరిధిలోని రైతులకు మాత్రమే ఆధార్ అనుసంధానం చేసుకొని ఈ-పాస్ మిషన్ ద్వారా యూరియాను అందించాలని పరకాల ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన పట్టణంలోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్స్, స్టాక్ బోర్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మండలాల పరిధిలోనే యూరియాను తీసుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు స్టాక్ బోర్డులపై ఎరువుల నిల్వతో పాటు ధరలను తప్పకుండా ఉంచాలని ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్‌ఎస్ ధర్నా



మాట్లాడుతున్న బుచ్చిరెడ్డి

శాయంపేట : రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధర్నా చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో వరి సాగుచేస్తే రైతన్నకు ఉరి అని హెచ్చరించిన బీఆర్‌ఎస్ ప్రస్తుతం రైతుల పక్షాన పోరాటం చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసమే రైతులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు చక్రపాణి, రవీందర్, రవి, కుమారస్వామి, రమేశ్ ఉన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

దామెర : గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులు తమకు న్యాయం చేయాలని బీజేపీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహశబరీశ్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. కోట్ల రూపాలు విలువచేసే, మూడు పంటలు సాగు అయ్యే భూములు రహదారి నిర్మాణానికి ఎలా ఇవ్వాలని ప్రశ్నించారు. గతంలో కలెక్టర్‌కు విన్నవించుకున్న విధంగా ఎకరానికి రూ.4 కోట్లు నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాని కోరారు. మాజీ ఎమ్మెల్యే రమేశ్, బీజేపీ రాష్ట్ర నాయకులు విజయచందర్‌రెడ్డి, కాశీప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, బాధిత రైతులు రాంచందర్‌రావు, సమ్మిరెడ్డి, సతీశ్, సాయిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు, బీజేపీ నాయకులు

విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి

● డీఈ సామ్యానాయక్

దామెర : విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సామ్యానాయక్ సూచించారు. మండల కేంద్రంతో పాటు తక్కళ్లపహాడ్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం డీఈ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని స్టాటర్‌ను పొడి చేతులతో ముట్టుకోవాలని అన్నారు. వ్యవసాయ కలనెక్షన్ల వద్ద ఎర్తింగ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా చెట్ల కొమ్మలు విరగడంతో పాటు, కరెంటు తీగలు తెగే ప్రమాదం ఉంటుందన్నారు. ఇటాంటి సంఘటనలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి వాటిని ముట్టుకోకుండా ఉండాలన్నారు. ఆయన వెంట ఏఈ గుర్రం రమేశ్, లైన్‌మెన్లు మనోహర్, గిరిబాబు, జేఎస్‌ఎంలు కృష్ణ, రమేశ్, రాజశేఖర్, అన్‌మ్యాన్డ్ వర్కర్లు రఘునందన్, రజినీకాంత్, వెంకటేశ్, రమేశ్, ప్రభాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ అధికారులు

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

శాయంపేట : ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి, ఆశ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాగుల రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.18వేల వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 37 మంది ఆశ కార్యకర్తలు రాగుల రమేశ్ సమక్షంలో బీఆర్‌టీయూ నుంచి సీఐటీయూలో చేరారు. మామిడి రమాదేవి, మారెపెల్లి కవిత, కోగిల సృజన, పెంబర్తి నీల, రజిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్

మెరుగైన వైద్యసేవలు అందించాలి

● ఎంపీడీఓ బాబు

కమలాపూర్ : ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీడీఓ గుండె బాబు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఓపీ సేవలను పరిశీలించి, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయా అని వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఆస్పత్రి వార్డులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగరాజు, కాంగ్రెస్ నాయకుడు రమేశ్‌గౌడ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ బాబు

రవాణా సౌకర్యానికి ఉపాధ్యాయుల కృషి



డైరీలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. పరిసర గ్రామాలైన ఎల్కుర్తి, రామన్నగూడెం, నర్సింగరావుపల్లి నుంచి వచ్చే పేద విద్యార్థుల రవాణా సౌకర్యానికి ఉపాధ్యాయ బృందం సొంత ఖర్చులతో ఆటో ఏర్పాటు చేశారు. పదిమంది నిరుపేద విద్యార్థులకు ఈ సౌకర్యం కల్పించడంతో తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ పాఠశాల ఉపాధ్యాయ బృందం సమిష్టిగా పాఠశాల పూర్వవిద్యార్థుల సహకారంతో పలు కార్యక్రమాలు చేపట్టి పటిష్టమైన విద్యాప్రణాళికలతో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషిచేస్తున్నారు. 2024 ఏప్రిల్‌లో ఈ పాఠశాల నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులకు డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. చెడుస్నేహానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జనంపై అధికారుల సూచన

ఆత్మకూరు : మండలంలోని కటాక్షపూర్ చెరువు వద్ద వినాయకుడి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఐ సంతోశ్ తెలిపారు. గురువారం ఆయన చెరువు పరిసరాలను పరిశీలించి సూచనలు చేశారు.

పరకాల : గణేశ్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ క్రాంతికుమార్ కోరారు. గురువారం శివాజీ యువసేన ఆధ్వర్యంలో శక్తి స్థల్ వద్ద మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శాయంపేట : మండలంలో శుక్రవారం జరిగే గణపతి నిమజ్జన ఏర్పాట్లను గురువారం డీపీఓ రమాకాంత్ పరిశీలించారు. మండల కేంద్రంలోని దేవుని చెరువు, ప్రగతి సింగారం గ్రామంలోని చలివాగు బ్రిడ్జ్‌ను పరిశీలించారు.



శాయంపేట : దేవుని చెరువును పరిశీలిస్తున్న డీపీఓ రమాకాంత్

భక్తిశ్రద్ధలతో గణపతి నిమజ్జనం

మండల కేంద్రంలోని శ్రీమత్స్యగిరి స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహాన్ని గురువారం డప్పుచప్పుళ్ల నడుమ శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు.

దామెర : గణేశ్ నిమజ్జన శోభయాత్రలో భక్తులు నియమాలు పాటించి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడారు. శోభయాత్రలో డీజే బాక్సులు వియోగించొద్దని అన్నారు.

ఎల్కతుర్తి : మండలంలో శుక్రవారం నిర్వహించే గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ముగించుకోవాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజే బాక్స్‌లకు అనుమతి లేదని పేర్కొన్నారు.

దామెర : గణనాథుని కరుణ, కటాక్షం ప్రతిఒక్కరిపై ఉండాలని ప్రముఖ సినిగేయ రచయిత, సంగీత దర్శకుడు వరంగల్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తక్కళ్లపహాడ్‌లో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మహాఅన్నదానం నిర్వహించగా ఆయన పాల్గొని భక్తులకు వడ్డించారు.

ఐనవోలు : టీపీసీసీ అధికార ప్రతినిధి, పంథిని గ్రామానికి చెందిన బండి సుధాకర్ అదే గ్రామానికి చెందిన సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహిళలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశంతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల బారులు



పరకాల : పీఏసీఎస్ వద్ద బారులుదీరిన రైతులు

పరకాల : రైతులకు యూరియా కష్టాలు లేకుండా యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అన్నదాతకు యూరియా కష్టాలు తప్పడం లేదు. రెండు బస్తాల యూరియా కోసం పీఏసీఎస్ వద్ద బారులుదీరుతున్నారు. యూరియా టోకెన్‌ల కోసం వందలాది మంది రైతులు తరలిరావడంతో గురువారం పరకాల పీఏసీఎస్ వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. లైన్‌లో నిల్చున్న రైతులు తోపుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. ఎస్సై విఠల్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

యూరియా కొరతకు ప్రభుత్వాలే కారణం

కమలాపూర్ : రైతులకు సకాలంలో యూరియా అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధిని కోల్పోయారని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు విమర్శించారు. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు సకాలంలో యూరియా అందించడంలో విఫలమయ్యాయన్నారు.

నేడు గురు పూజోత్సవం

● జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు అవార్డుల ప్రదానం

విద్యారణ్యపురి: గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవాన్ని ఈనెల 5న ఉదయం నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను డీఈఓ వాసంతి గురువారం విడుదల చేశారు. అవార్డుల ప్రదానోత్సవంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ, అధికారులు పాల్గొననున్నారని సంబంధిత అధికారులు తెలిపారు.

జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులు

ఎల్.రాజేష్‌కుమార్ (ఎంఈఓ, హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, దామెర), ఎ.మాధవి (హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, నేరేడుపల్లి), వి.వాణి (హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్ (జి), ఉప్పల్), ఎం.అనురాధ (ఎస్‌ఏ, హిందీ, జెడ్పీహెచ్‌ఎస్, అక్కంపేట), పి.మల్లికార్జున్ (ఎస్‌ఏ, మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్, అక్కంపేట), పి.శేఖర్ బాబు (ఎస్‌ఏ, ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్(జి), శాయంపేట), ఎస్‌డీ కౌసర్ ఉన్నిసాబేగం (ఎస్‌ఏ, హిందీ, జెడ్పీహెచ్‌ఎస్, తరాలపల్లి), కె.నర్సయ్య (ఎస్‌ఏ, సోషల్, జీహెచ్‌ఎస్ మర్కజీ), సీహెచ్ సమత (ఎస్‌ఏ, హిందీ, జెడ్పీహెచ్‌ఎస్, ఆత్మకూరు), పి.వసంత (ఎస్‌ఏ, సోషల్, జెడ్పీహెచ్‌ఎస్, ఆత్మకూరు), బి.కృష్ణవేణి (ఎస్‌ఏ బయోసైన్స్, జీహెచ్‌ఎస్ వడ్డెపల్లి), హెచ్.రాజన్న (ఎస్‌ఏ, మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్, సిద్ధాపూర్), జి.శ్రీధర్ (ఎస్‌ఏ, మ్యాథ్స్, ఎంపీయూపీఎస్, జయగిరి), కె.విజయశ్రీ (ఎస్‌ఏ, తెలుగు, జెడ్పీహెచ్‌ఎస్, తరాలపల్లి), ఎస్.ఉదయశ్రీ (ఎస్‌ఏ, తెలుగు, జెడ్పీహెచ్‌ఎస్(బి), శాయంపేట), పి.మైసయ్య (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జెడ్పీహెచ్‌ఎస్, మల్లక్కపల్లి), పి.చంద్రమోహన్ (ఎస్‌ఏ, బయోసైన్స్, జీహెచ్‌ఎస్, శాయంపేట జాగీర్, కాజీపేట), ఎం.సురేష్‌బాబు (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జెడ్పీహెచ్‌ఎస్, నారాయణగిరి), ఎ.రాణి సంయుతదేవి (ఎస్‌ఏ, ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్, భీమారం), ఎం.మనోహర్ (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జీహెచ్‌ఎస్, మర్కజీ), పి.మాధవి (ఎస్‌ఏ, బయోసైన్స్, ఎంపీయూపీఎస్, ఎల్కతుర్తి), జి.నర్సయ్య (ఎస్‌ఏ, మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్, కొండపర్తి), సీహెచ్.శ్రీనివాస్ (జెడ్పీహెచ్‌ఎస్ ఒంటిమామిడిపల్లి), ఎ.భాగ్యలక్ష్మి ఎస్‌జీటీ ఎంపీపీఎస్ (బి) ధర్మసాగర్, ఎస్‌కే గౌస్‌పాషా (ఎల్‌పీ, హిందీ, ఎంపీయూపీఎస్, కోమటిపల్లి).

నామినేటెడ్ అవార్డులు

ఎస్.విజయకుమార్ (ఎంఈఓ, ఆత్మకూరు), ఎం.సునీతరాణి (ఎంఈఓ, భీమదేవరపల్లి), ఎస్.శ్రీనివాస్ (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జెడ్పీహెచ్‌ఎస్, నారాయణగిరి), పి.రాజు (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, నడికూడ), డి.కోమల్‌రెడ్డి (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, మడికొండ), సీహెచ్ లింగరావు (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, కడిపికొండ), ఎ.ఉపేందర్‌రెడ్డి (ఎస్‌జీటీ, పీఎంశ్రీ, ఎంపీపీఎస్, అక్కంపేట), ఎం.మాధవి (స్పెషల్ ఆఫీసర్, కేజీబీవీ, ధర్మసాగర్), డి.పావని (పీజీసీఆర్‌టీ, కేజీబీవీ, ఐనవోలు), ఎ.ఊర్మిల (సీఆర్‌టీ, కేజీబీవీ, వేలేరు), ఎండీ అన్వర్‌పాషా (టీజీటీ తెలుగు, టీజీఎంఎస్, భీమదేవరపల్లి), ఎస్.నాగేంద్రబాబు (ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఎంఆర్‌సీ, కమలాపూర్), ఎస్.రఘుబాబు (ఐఈఆర్‌పీ, ఎంఆర్‌సీ, భీమదేవరపల్లి), కె.రమేష్ (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్, దేవన్నపేట కాంప్లెక్స్), జె.శ్రీలత (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్ (జి), పరకాల కాంప్లెక్స్), ఎండీ షఫీ (సీఆర్‌పీ, జీహెచ్‌ఎస్ ప్రాక్టీసింగ్ స్కూల్, లష్కర్ బజార్), ఎ.రాజు (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్, దామెర), ఎ.రానుప (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్, పెద్ద పెండ్యాల కాంప్లెక్స్).

ప్రైవేట్ స్కూళ్లు..

డి.శంకర్ (కరస్పాండెంట్, కాకతీయ హైస్కూల్, హనుమకొండ), బి.శ్రీనివాస్ (కరస్పాండెంట్, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్, పరకాల), కె.వాసుదేవరెడ్డి (కరస్పాండెంట్, మాస్టర్ మైండ్ హైస్కూల్, పలివేల్పుల), ఎం.రజిత (కరస్పాండెంట్, సిలోమ్ పబ్లిక్ స్కూల్, కొత్తకొండ), ఆర్.హరిత (కరస్పాండెంట్, ఎలైట్ ది స్కూల్, 100 ఫీట్ రోడ్డు, హనుమకొండ).



నేడు అవార్డుల ప్రదానం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఖిలా వరంగల్ మండలం ఉర్సుగుట్ట సమీపంలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వరంగల్ డీఈఓ రంగయ్యనాయుడు తెలిపారు. జిల్లాలో 52 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, 16 మంది ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సామూహిక నిధి డబ్బులు అందజేత

ఐనవోలు : మండలంలోని కొండపర్తి గ్రామంలో గల యువచైతన్య పురుషుల పొదుపు సంఘం సభ్యుడైన గుగ్గిళ్ల మల్లేశం ఇటీవల మృతిచెందాడు. గురువారం మృతుడి నామిని కుటుంబ సభ్యులకు సామూహిక నిధి రూ.77,500 సంఘ అధ్యక్షుడు కట్కూరి రాజు, సమితి అధ్యక్షుడు బిల్లా అమరేందర్‌రెడ్డి అందజేశారు. ఉపాధ్యక్షుడు మాచర్ల సుమన్, సంఘ పాలకవర్గ సభ్యులు ప్రభాకర్, చంద్రమౌళి, శ్రవణ్, సుమన్, వెంకటేశ్, మధుకర్‌రెడ్డి, స్వామి, వెంకటేశ్వర్లు, పాపయ్య, రాజు, గణకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

